# 'ప్రతిపక్షాలుంటేనే అభివృద్ధి'

**కోటబొమ్మాళి, న్యూస్‌టుడే:** ఎక్కడైనా బలమైన ప్రతిపక్షాలుంటేనే ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, తెదేపా నాయకులు కూన రవికుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లాలో టెక్కలి నియోజకవర్గంతో పాటు పలుప్రాంతాల్లో కొన్నేళ్లుగా నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల సాధన ప్రతిపక్షంలో ఉన్న తెదేపాతోనే సాధ్యమవుతుందన్నారు. టెక్కలిలో తాగు, సాగునీరు, ఆసుపత్రి సమస్యలు గట్టెక్కాలంటే అచ్చెన్నాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. కింజరాపు ప్రసాదరావు, నంబాల శ్రీనివాసరావు, రొక్కం సూర్యప్రకాశరావు, మండవిల్లి మోహనరావు తదితరులున్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి అప్పలసూర్యనారాయణ, తదితరులు